వసతిగృహాలు, పాఠశాలల తనిఖీ



మిర్యాలగూడ టౌన్: విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఎస్పీ, తహసీల్దార్



త్రిపురారం : కస్తూరిబా గాంధీ విద్యాలయంలో భోజనం చేస్తున్న అధికారులు

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని మండల తహసీల్దార్ హరిబాబు అన్నారు. శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ, మండలంలోని వసతి గృహాలు, కస్తూరిభాగాంధీ విద్యాలయం, గురుకుల పాఠశాలలను డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మండల ప్రత్యేక అధికారి దేవ్‌సింగ్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలంలోని కస్తూరిభా గాంధీ విద్యాలయంలో పాఠశాల అవరణలో నిర్మించిన క్రీడా మైదానంతో పాటు ఇతర వాటిని పంచాయతీరాజ్ డీఈ చిల్లంచర్ల ఆదినారాయణతో కలిసిన పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్‌లతో కలిసి తాను మొత్తం పట్టణం, మండలంలోని గురుకులాలు, వసతి గృహాలు, కస్తూరిభాగాంధీ విద్యాలయాలు పరిశీలించగా పలు ప్రాంతాల్లో సరైన వసతులు లేవని, మరుదుగుదొడ్లు, మంచినీటి వసతుల లేవని తెలిపారని, సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలునాయక్, ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజరత్నం, షాబుద్దీన్, రామచందర్ రావు, వినయ్‌కుమార్, పీడీ సక్కునాయక్, టూ టౌన్ సీఐ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీలో విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి సులోచన

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హస్టళ్లలోని భోజన వసతిలో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని త్రిపురారం మండల ప్రత్యేక అధికారి వందనం శ్రీదేవి అన్నారు. శనివారం మండలంలోని కంపాసాగర్ గ్రామ పరిధిలోని టీఎస్ మోడల్ స్కూల్, కస్తూరిబాగాంధీ పాఠశాలలను అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని రిజిస్టర్లు, విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి ఏమైనా సమస్యాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఎంపీడీఓ విజయ కుమారి, ఎంఈఓ రవి నాయక్, ఎంపీఓ సుదీర్ కుమార్, విజయ లక్ష్మీ, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని వసతి గృహాలు, గురుకులం, కేజీబీవీలను శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీఓ మోసిన్‌బిన్ అహ్మద్, ఎస్‌ఐ శేఖర్‌లు ఆకస్మీక తనిఖీలు చేశారు. ఎరిస



అడవిదేవులపల్లి : మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రాలలో శుభ్రత, స్టాక్ రూమ్‌తో పాటు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యంలో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

వేములపల్లి (మాడుగులపల్లి) : ప్రభుత్వ పాఠశాలల్లో, వసతిగృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నిర్వాహకులు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మాడ్గులపల్లి మండల ప్రత్యేకాధికారి సులోచన, జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావులు అన్నారు. శనివారం మాడుగులపల్లి మండలంలోని కేజీబీవీని మండల ప్రత్యేకాధికారి సులోచన, వేములపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌లు సందర్శించి విద్యార్థుల భోజనాన్ని, పాఠశాలల ఆవరణను, వంట గదిని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మాడ్గులపల్లి ఎంపీడీవో తిరుమలస్వామి, మాడ్గులపల్లి ఎస్‌ఐ కృష్ణయ్య, వేములపల్లి ఎంపీడీఓ శారదాదేవి, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలి

మిర్యాలగూడ : ఫర్టిలైజర్ షాపు యజమానులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాన్ని అభివృద్ధి చేసుకున్నట్లయితే మహిళా రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని, తక్కువ ధరకు అందించవచ్చన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సరైన తేమశాతం రాగానే ఎప్పటికప్పుడు ధాన్యానికి కాంటాలు వేసి తరలించాలన్నారు. ప్రతి



ఫర్టిలైజర్ దుకాణాదారులకు సూచనలు చేస్తున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

ధాన్యం బ్యాగ్‌కు ఎస్ స్టాంఫ్ మార్క్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దిలీప్‌కుమార్, సీసీలు శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేశ పౌరులందరికీ ఒకే చట్టం



మిర్యాలగూడ టౌన్ : పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహసీల్దార్ హరిబాబు



త్రిపురారం : కామరెడ్డిగూడెంలో పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న తహసీల్దార్, గ్రామస్తులు

మిర్యాలగూడ టౌన్ : దేశ పౌరులందరికీ ఒకే చట్టం ఒకే హక్కు ఉంటుందని మండల తహసీల్దార్ హరిబాబు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లిలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కళావతిలతో పాటు స్థానికులు తదితరులున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

త్రిపురారం : రాజ్యాంగంలో పొందుపర్చి ఉన్న చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా అన్నారు. శనివారం మండలంలోని కామరెడ్డి గూడెం గ్రామ పంచాయతీలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సమాజంలో మార్పునకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సంతోష, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్యాం, సీనియర్ అసిస్టెంట్ అమీర్ అలీ, స్థానికులు సక్రు, శ్రీనివాస్, దాసు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

8న సైన్స్ టాలెంట్ టెస్ట్

మిర్యాలగూడ టౌన్ : అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబరు 8న సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల్లో ఒక్కోక్క సబ్జెక్టుకు 20మార్కుల చొప్పున మొత్తం 60మార్కులు ఉంటాయని తెలిపారు. ఆసక్తిగత విద్యార్థులు డిసెంబరు 7న పట్టణంలోని ఫ్లైవైర్ పక్కన ఉన్న లోటాస్ హైస్కూల్‌లో సాయంత్రం 5గంటల వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. డిసెంబరు 8న ఉదయం 10గంటల నుంచి 11:30గంటల వరకు లోటాస్ హైస్కూల్‌లో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబరు 13న అల్లం కిరణ్ వర్ధంతి సభలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం కోసం సెల్ నంబరు– 9848239275ను సంప్రదించాలన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థినిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవూర : మండలంలోని పులిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని దుండగుల షర్మిల స్కూల్ గేమ్స్ ఫేడరేషన్(ఎస్‌జీఎఫ్) పోటీల్లో రజత పతకం సాధించింది. రంగారెడ్డి జిల్లా ఇంజాపూర్‌లో రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పోటీలను నిర్వహించారు. అండర్–19 బాలికల విభాగంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ద్వితీయ బహుమతి గెలిచినందుకు గాను షర్మిలకు రజత పతకం లభించింది. రజత పతకం సాధించినందుకు గాను శనివారం గ్రామస్తులు, ఉపాధ్యాయులు షర్మిలా, ఫిజికల్ డైరెక్టర్ మురళీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సుదర్శన్, సత్యనారాయణ, సత్తిపండు, హుస్సేన్, చిరంజీవి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

మిర్యాలగూడ టౌన్ : పారిశుద్ధ్య కార్మికులు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శనివారం పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి వార్డుకు వచ్చే ట్రాక్టర్లు, ఆటోలకు ప్రజల తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఎవరూ ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయడంతో దోమలు పెరుగుతాయని, మున్సిపల్ శాఖ సూచించిన స్థలం వద్ద వేస్తే ట్రాక్టర్లు ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నటు తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ డీఎస్పీ తనిఖీ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం దేవరకొండ డీఎస్పీ గిరిబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పనితీరును ఎస్‌ఐను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ ఆప్, ఎస్‌హెచ్‌ఓ రూం తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పాత నేరస్తులపై నిఘా పెట్టాలని సూచించారు. డీఎస్పీ వెంకట్ సీఐ ధనుంజయ్య, ఎస్‌ఐ ముత్యాల రామ్మూర్తి, సిబ్బంది ఉన్నారు.

'హలో బీసీ చలో ఢిల్లీ' విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 5, 6వ తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే 'హలో బీసీ చలో ఢిల్లీ'కార్యక్రమం విజయం వంతం చేయాలని భాగంగా శనివారం బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జయరాజు, మురళి యాదవ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి లెప్రసీ వ్యాధిపై ఇంటింటి సర్వే

మిర్యాలగూడ టౌన్ : లెప్రసీ వ్యాధిని గుర్తించేందుకు ఈనెల 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఇంటింటి సర్వేను చేపట్టాలని ఆలగడప మండల వైద్యాధికారి ఎస్‌కె మోహిద్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదితరులున్నారు.

అడవిదేవులపల్లి : కుష్టు వ్యాధిపై సోమవారం నుంచి 15వ తేదీ వరకు ఇంటింటి సర్వే ఆశ వర్కర్లు పూర్తి చేయాలని అడవిదేవులపల్లి వైద్యాధికారులు డాక్టర్ హజహర్ అహ్మద్, ఆంజనేయులు అన్నారు.శనివారం స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన లెప్రసీ కేస్ డిటక్షన్ సర్వేపై ఏఎన్‌ఎం, ఆశవర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశ వర్కర్ రోజూ 20నుంచి 30 ఇళ్ల సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి నులక నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి చికిత్స చేసినట్లు తెలిపారు. ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భాధారణ, దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్ ఇంజక్షన్‌లు వేసినట్లు తెలిపారు. మేలు జాతి పాడి పశువులపై అవగాహన కల్పించారు. అనంతరం పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ప్రతినిధి నడ్డి బాలరాజు, మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, గ్రామస్తులు కాంసాని కొండల్, ఎల్లయ్య, రమేష్, లింగయ్య, వెంకన్న, జంగయ్య, సైదిరెడ్డి, మిత్రలు నాగార్జున, కోటయ్య, అనిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.



పశువులకు చికిత్స చేస్తున్న పశువైద్యాధికారి నాగార్జున్‌రెడ్డి

దున్నపోతుల గండి పనులు పూర్తి చేయాలి



దున్నపోతుల గండిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి : మండలంలో చిట్యాల గ్రామంలో దున్నపోతుల గండి పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చిట్యాలలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న దున్నపోతుల గండి పనులను ఆయన పరిశీలించిన సంబంధిత కాంట్రాక్టర్‌తో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలునాయక్, దశరథనాయక్‌లతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దైవచింతన కలిగి ఉండాలి

గుర్రంపోడు : ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఘూశీరాంతండాలో హనుమాన్ గాయత్రీ యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, దీశ్వర్‌రెడ్డి, చినసత్తయ్య, జగదీశ్వర్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

మిర్యాలగూడ : రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనిలు అన్నారు. శనివారం పట్టణంలోని పాఠశాలలను బంద్ చేయించి ర్యాలీ నిర్వహించారు. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, న్యూమన్, అనిల్, అఖిల్, బన్ని, బిస్మిల్లా, సూర్య, సైదులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

డిండి : ప్రభుత్వ పాఠశాల, గురుకుల, వసతిగృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో ఫుడ్ పాయిజన్ అయితే సహించేది లేదని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు సురగి వినయ్‌కుమార్ సంబంధితాధికారులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు కాంపల్లి భాను, కార్యదర్శి దేవేందర్, వెంకటేష్‌ర, బన్నీ, మహేష్,శివ, జగదీష్ ఉన్నారు.

కొండమల్లేపల్లి : గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించి, ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఎస్ఎఫ్‌ఐ నాయకులు ఠాగూర్, మురళీ, కార్తీక్, సాయికుమార్, లక్ష్మణ్, చరణ్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ గురుకులాల్లో, వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ అవుతున్నందుకు నిరసనగా ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు బంద్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్‌ఐ మండల కార్యదర్శి దున్న రవి, నాయకులు ఇద్దిరాములు,రాము,ప్రకాశ్ తదితరులున్నారు.



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్‌ఐ నాయకులు

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

పెద్దవూర: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను బంద్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హనుమంతు, శ్రీకాంత్, సిద్దు, జయరాం, శ్రీపాదం, జగన్, శ్రీరాం పాల్గొన్నారు.

హాలియా : హాలియా పట్టణంలో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు మాట్లాతుడూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటిస్తూ విద్యార్థులు అస్వస్థతకు గురైనా ప్రభుత్వంలో చలనం రావడం లేదని ఎస్ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ విమర్శించారు. అదే విధంగా ఎస్ఎఫ్‌ఐ సాగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్ ఆధ్వర్యంలో తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ నాయకులు హనుమంతు, శ్రీకాంత్, సిద్దు జయరాం, శ్రీపాదంచ జగన్, శ్రీరామ్‌చ సంతోష్ పాల్గొన్నారు.



హాలియాలో విద్యాసంస్థలను బంద్ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు



చింతపల్లిలో తరగతులు బహిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

వేములపల్లి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్‌ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ అన్నారు. శనివారం మండలంలోని విద్యా సంస్థలను బంద్ చేయించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాతంగి కార్తిక్, శీలం వినయ్, శీలం ప్రసాద్, మనోహర్, చరణ్ పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ శనివారం ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ షంషుద్దీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షుడు వలపోజు శివ, నాయకులు ఎర్ర చిన్న పాల్గొన్నారు.

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆందోళన

త్రిపురారం : సర్వ శిక్ష అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి, పే స్కేలు అమలు చేయాలని ఆ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. శనివారం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ కమిటీ సూచనల మేరకు మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్క రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమానికి ఎంఈఓలు వెంకటయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మూనా, పరమేశ్, జీవన్‌కుమార్, శ్రీనివాసులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు వెంకటేష్, జహంగీర్, పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన మార్గం

మిర్యాలగూడ టౌన్ : దేశాభివృద్ధికి సామాజిక అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన పరిష్కార మార్గమని సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లోని నీరజ స్కూల్ జేవీవీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ పరిచయం –శాస్త్రీయ దృక్పథం' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, వైస్‌ప్రిన్సిపల్ సైదులు, డైరెక్టర్లు రమేష్ ఉన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

హాలియా : మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని తిరుమలగిరి(సాగర్) మండల పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ వీరశేఖర్ అన్నారు. తిరుమలగిరి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో 'మిషన్ పరివర్తన్' కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని గ్రేట్‌వే స్కూల్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎల్ బ్రహ్మచారి, శ్రీనివాసచారి, సామాజిక కార్యకర్త సైదులు యాదవ్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, సయ్యద్, శ్యాసుందర్‌రెడ్డి, శ్రీనివాస్, బషీర్, మంజుల మోక్షరాణి, సరిత, శోభారాణి, లక్ష్మి కళ్యాణి, మల్లీశ్వరీ, రాధిక, హామీదా, సింహాద్రి, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

పెద్దవూర : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదవుకుంటున్న విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పాఠశాల హెచ్‌ఎం చీదెళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని వెల్మగూడెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ మద్దూరి విజేందర్ కుమారుడు కార్తీక్ జన్మదినం సందర్భంగా 21 మందికి రూ.14వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల శ్రీను, ఏపీపీసీ చైర్మన్ లక్ష్మీసురేందర్, ఉపాధ్యాయులు వసంతకుమార్, హిమవంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజిరెడ్డి, సమత, పాల్గొన్నారు.



క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న దాత

సంక్షిప్త సమాచారం

లంబాడీలపై కేసులు ఎత్తివేయాలి

హాలియా : లగచర్ల లంబాడీలపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మానాయక్, లంబాడీ హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు రవినాయక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు రాజు నాయక్, బీమ్లానాయక్, రాందాసు నాయక్, నరేష్ నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

త్రిపురారం : మండలంలోని పలు గ్రామాల్లోని లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులతో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం పట్టణ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జానయ్య, యూత్ మండల అధ్యక్షుడు రవి, భరత్ రెడ్డి, శ్రీనివాస్, హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు అందించాలి

మిర్యాలగూడ టౌన్ : హాస్టల్ విద్యార్థులు చలికాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వారికి దుప్పట్లు, స్వెట్టర్లు తక్షణమే అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శనివారం స్థానిక బాలికల వసతి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ బాలికల వసతి గృహం వార్డెన్ కవిత తో పాటు విద్యార్థినులు లున్నారు.

రక్తదాన శిబిరం

నాగార్జునాసాగర్: నాట్కోఫార్మ లిమిటెడ్ వ్యవస్థాపకులు నన్నపనేని వెంకయ్య చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకోని హిల్‌కాలనీలోని నాట్కో ఫార్మలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నాట్కో ఉద్యోగులు 147మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ వీరనారాయణ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

వేములపల్లి : ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశాలతో కలిసి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పుట్టల రాధిక, చెవుల దేవకమ్మ, సుజాత, లక్ష్మీ, జయమ్మ, రజిత, రేణుక, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు రాములుకు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు ఉప్పల రాములు (70) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామలింగం, వెంకన్న, దుర్గమ్మ, లీలమ్మ, రజియా, ఈదమ్మ, సురేఖ, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.